# హైదరాబాద్‌లో రెండో వాటికా బిజినెస్ సెంటర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వాటికా బిజినెస్ సెంటర్ హైదరాబాద్‌లో రెండో కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సెంటర్‌తో కలిసి దేశంలో తమ బిజినెస్ కేంద్రాల సంఖ్య 12కు చేరిందని వాటికా హాస్పిటాలిటీ ప్రెసిడెంట్ వినీత్ తయాంగ్ తెలిపారు. హైదరాబాద్‌లో వీలైనంత త్వరలో మూడో సెంటర్‌ను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. వచ్చే రెండేళ్లలో రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. తెలంగాణ లోని వరంగల్, కరీంనగర్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలో తమ వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 1988లో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటైన తమ గ్రూప్ ప్రస్తుతం 5,000 కోట్ల రూపాయల టర్నోవర్‌కు చేరుకుందని చెప్పారు. ఏటా 5-6 కొత్త సెంటర్లను ప్రారంభించాలని, వచ్చే ఐదే ళ్లలో 200 కోట్ల రూపాయల ఖర్చు తో 42 కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జాన్సన్ అండ్ జాన్సన్, హెచ్‌బీఓ తదితర ప్రముఖ సంస్థలకు తాము సేవలనందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో 'వాట్ హైదరాబాద్ థింక్స్ కనిస్టిట్యూట్స్ ఎ గ్రేట్ ఆఫీస్' పేరిట తాము నిర్వహించిన సర్వే ఫలితాలను ఆయన విడుదల చేశారు. ఈ సర్వేలో 25 కంపెనీల్లో పనిచేసే దాదాపు 2000 మంది అభిప్రాయాలు సేకరించారు.




వినీత్ తయాంగ్